ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★★ Telephones: 74212, 74343

గొప్ప తగ్గింపు ధరలు !

లక్ష్మీ డిపార్టుమెంటు స్టోర్సు

బీ సెంటురోడ్ – విజయవాడ–2. ఫోన్: [illegible]

అనేక రకముల వస్త్రములమీద 5% నుండి 25% వరకు

31-7-1972 వరకు మాత్రమే ధర తగ్గింపు గలదు

త్వరపడండి !

అన్నియూ తాజా సరకులే – పాతవి, నాసిని కావు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122647

వెలువడింది ! జూలై సంచిక

శ్రీ సరంబిక

సచిత్ర మాసపత్రిక

ఎడిటర్ : చిత్రకారు

ఆంధ్రదేశమంతటా డిపాజిట్దారుగల ఏజంటు కావలెను. విడిప్రతి 50 పైసలు సంవత్సర చందా 6 రూ॥ అన్ని వివరాలకు

ఎడిటర్, రాగరంజని, నాగూరు B.O. శ్రీకాకుళం–జిల్లా

సంపుటి 13 సంచిక 11 | విజయవాడ, జులై 11, 1972 మంగళవారం | 6 పేజీలు 18 పైసలు (Inclusive Excise Duty)

వ్యవసాయ విద్యుచ్ఛక్తి రేట్లు పెంపుదలకు రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

శాసనసభలో కాంగ్రెసుతోసహా అన్ని పక్షాల సభ్యుల తీవ్ర ప్రాతికూల్యం

చిన్న రైతులను మినహాయించడం గురించి పరిశీలించగలమని శ్రీమతి జయప్రద హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 10—

వచ్చే నెలనుంచి వ్యవసాయ విద్యుచ్ఛక్తి రేట్లను యూనిట్‌కి 12 పైసలనుంచి 16 పైసలకు పెంచాలనే విద్యుచ్ఛక్తి బోర్డు నిర్ణయాన్ని నేడు అసెంబ్లీలో కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకించారు.

ప్రతిపక్ష సభ్యుల కంటె కొందరు కాంగ్రెసు సభ్యులు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించారు.

తమిళనాడులో విద్యుత్శక్తి రేట్లు పెంచడంవల్ల రైతుల ఆందోళన గురించి శ్రీ వసంత నాగేశ్వరరావు రాష్ట్ర విద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీమతి జయప్రద దృష్టికి తీసుకొచ్చారు. అటి ఆందోళన రాకూడదని ప్రభుత్వం భావిస్తే, విద్యుత్శక్తి రేట్లను పెంచరాదు. హెచ్చరించారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ అమర నాథరెడ్డికూడా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శ్రీ ఎం. నారాయణరెడ్డి అంచెలవారీ పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించారు.

టారిఫ్‌ను పెంచడం అనివార్యమని మంత్రిణి శ్రీమతి జయప్రద అన్నారు. స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ యస్. పాటి వెంకట్రావు సూచించినట్టు ప్రభుత్వ విధానానికి అనుగుణంగా చిన్న రైతులను మినహాయించడం గురించి యోచించవచ్చునని శ్రీమతి జయప్రద అన్నారు.

విద్యుత్శక్తి రేట్లు పెంపుదలకు సభ్యులు ఏకగ్రీవంగా వ్యతిరేకించడమ్యూనిస్టుసభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు. తాను ఈ సభ్యుని అభిప్రాయంతో ఏకీభవిస్తున్నానని స్పీకర్ శ్రీ ఏ. రంగారెడ్డి అన్నారు.

ఎన్నికలు చిరునవ్వు నవ్వుతూ వుండే మంత్రిణి అనుకుంటే ప్రశ్నలకుమాత్రం చిరునవ్వునవ్వుతూనే సమాధానాలు చెప్పారు. దాంపై ఎం. నాగిరెడ్డి మాట్లాడుతూ "రైతులు యేడుస్తూ చెల్లించుకోవలసిన్నంధనే" అని అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వెంకటయ్య మాట్లాడుతూ రైతులకు, విద్యుత్‌కి బోర్డుకు టారిఫ్ విషయంలో ఒప్పందం వుందని, హెచ్చురేట్లు చెల్లించడానికి అంగీకరించని రైతులను ఒప్పందంనుంచి ఉపసంహరించుకొనడానికి అనుమతిస్తారా అని ప్రశ్నించారు.

ఈ అంశాన్ని పరిశీలించవలసి వుందని మంత్రిణి అన్నారు. సమ్మెలు చేయడం "పిచ్చితనం" కర్మాలను కార్యక్రమంలో భాగమా అని శ్రీమతి ఈశ్వరబాయి ప్రశ్నించారు.

ఇంతకు పూర్వం శ్రీ యస్. శ్రీనివాసులు రెడ్డి అడిగిన ప్రధానమైన ప్రశ్నకు మంత్రిణి సమాధానం చెబుతూ, విద్యుత్శక్తి బోర్డు వినియోగదారులకు అవసరమైన వసతులు కల్పించడం కొంతవరకైన సమీకరించడానికి ఈ చెల్లింపు ఒక్కటవ తేదీ నుంచి వ్యవసాయ టారిఫ్‌ను పెంచాలని నిర్ణయించిందని, ఆ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదానికి పంపిందని అన్నారు.

ఈ ప్రతిపాదనతో ప్రభుత్వం ఏకీభవిస్తూ రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి దృష్ట్యా వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి అమలుజరపవలసిందిగా పథకో ఇచ్చినట్టు మంత్రిణి తెలిపారు.

శ్రీకాకుళం జిల్లాలోని గిరివిడివద్ద పెట్రోల్ అల్లాయిస్ కంపెనికి తిరిగి విద్యుత్శక్తి సప్లయి గురించి ప్రత్యేకవ్యవధి ప్రశ్న ద్వారా అడిగారు. ఈ కంపెనీ విద్యుత్శక్తి బోర్డుకు కొన్ని లక్షల రూపాయలు బకాయి వుందనీ ఆరోపించారు. ఈప్రశ్నకు శ్రీవంకా సత్యనారాయణ, శ్రీ వి. శ్రీకృష్ణ అడిగారు.

పెక్కు అనుబంధ ప్రశ్నలను మంత్రిణి శ్రీమతి జయప్రద ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు వర్షిత్రమల మంత్రి అమెకు తోడ్పడుతూ, ఎటి పరిస్థితిలో ఆ కంపెనికి విద్యుత్శక్తిని తిరిగి సప్లయి చేయడానికి అంగీకరించింది వివరించారు.

ప్రధానమైన ప్రశ్నకు అసెంబ్లీ సమాధానమిస్తూ 1969 మార్చిలో చేసుకొన్న ఒప్పందం ప్రకారం 24 లక్షల రూపాయల మేరకు బకాయి వుందని తెలిపారు.

ఈ కంపెనికి విద్యుత్శక్తి సప్లయి నిలుపుచేశారని, అయితే కొన్ని షరతులు విధించి సప్లయి పునరుద్ధరించారని తెలియజేశారు.

అయితే లక్షల రూపాయలు వెంటనే చెల్లించడానికి కాల్పొ రేషన్ ఒప్పుకొని ఇప్పటికి ఆదేశాలు వస్తాయని ఇవ్వడం జరిగింది. 2,50,000 చెల్లించడానికి కూడా కార్పొరేషన్ అంగీకరించిందని మంత్రి చెప్పారు.

పరిశ్రమ మూతపడితే సుమారు 4,000 మంది ఎవరూ పనిచేయగలవారని ఇదే ప్రభుత్వం విద్యుత్ కారణమని మంత్రి అన్నారు. అంతే గాదు. ఇది విద్యుత్శక్తి వాడకంవల్ల పొందే పదుపాయాలు ప్రతి పరికరపై ఎర్పడిన పరిశ్రమ అయినందు. ఆ పరిశ్రమను మూసివేయడంవల్ల గాక నడపడం ద్వారానే బకాయిలను చెలించుకోగలుగుతుందని ఇదొక్కటే మార్గమని అయన అన్నారు.

విద్యుత్ సప్లయి కోతపడినప్పుడు కార్మికుల గురించి ప్రభుత్వం ఆలోచించనే లేదా అని శ్రీ వంకా సత్యనారాయణ అడిగారు.

మంత్రి సమాధానమిస్తూ, ఈ కారణం వల్ల ప్రభుత్వం జోక్యం చేసుకుని పవర్ సప్లయి పునరుద్ధరణకు ఆదేశాలిచ్చినదని అన్నారు.

"సన్నకారు రైతులపట్ల కౌశల్యం"

రెగ్యులర్‌గా రైతులు విద్యుత్ రేట్లు చెల్లించడంలో ఏమైనప్పుడు, సన్నకారు రైతులపట్ల కౌశల్యం ప్రదర్శిస్తున్న ప్రభుత్వం ఇకా పరిశ్రమాభివృద్ధితోపాటు మెరుగా ఎందుకు వ్యవహరిస్తున్నదని శ్రీకృష్ణ అడిగారు.

పరిశ్రమ పెట్టేవరకు రెగ్యులర్‌గానే

(మిగతా 3వ పేజీలో)

శ్రీ భవానీసేన్ కాలధర్మం

భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు

కలకత్తా, జులై 10— భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గం సభ్యుడు శ్రీ భవానీసేన్. నేటి ఉదయం మాస్కోలో హృద్రోగంవల్ల మరణించినట్లు నేటి సాయంత్రం ఇక్కడి పార్టీ కార్యాలయానికి అందిన తేదీ ప్రకారం తెలుస్తున్నది.

ఆయన వయస్సు సుమారు 60 సంవత్సరాలు.

శ్రీ సేన్‌కు భార్య, కుమారుడు వున్నారు.

ఈ నెలారంభంలో వలేరియానో జడోగ్ దిమిత్రోవ్ 90 వ జన్మదినోత్సవానికి హాజరైన అనంతరం స్వదేశానికి తిరిగి వస్తూ మాస్కోలో ఆగారు.

జులై 13 వ తేదీన ఆయన భౌతిక కాయాన్ని ఢిల్లీ తీసుకు వస్తారని పార్టీవర్గాలు ప్రకటించాయి.

కరాచీలో తిరిగి అలర్లు

సోమవారంనాడు ఆర్థరి మృతి

కరాచీ, జులై 10— సింధు రాష్ట్రంలో అధికార భాషగా సింధీని విధించడంపట్ల రాష్ట్రంలో ఆందోళన జరుగుతున్నది. పాకిస్తాన్‌లోనే అత్యంత పెద్దనగరమైన కరాచీలో నేడు జరిగిన కొట్లాటలలో కనీసం ఆరుగురు మరణించారు. దీనితో ప్రభుత్వం నగరంలో నేడు 24 గంటల పాటు కర్ఫ్యూ విధించినది.

శుక్రవారం రాత్రి నుంచి కనీసం 31 మంది కొట్లాటలవల్ల మరణించారు.

హైదరాబాద్(సింధ్)నుంచి అందిన వార్త ప్రకారం సింధీ ఉర్దూ భాషాభిమానుల మధ్య జరిగిన కొట్లాటలో పదిమంది మరణించారు.

కరాచీలో శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి సైన్యాలు రంగప్రవేశం చేశాయి. సోమవారం నాడు ఆర్థరి మృతి సంభవించినట్టు రేడియో కరాచీ ప్రకటించింది.

బెల్గ్రేడ్ టౌన్ కౌన్సిల్ అధ్యక్షుడు ట్రాంకో పెసిక్ భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఒక స్వర్ణపతకం బహూకరిస్తున్న దృశ్యం

సిమ్లా ఒప్పందం పట్ల పాక్ జాతీయ అసెంబ్లీలో పలువురి హర్షం

సంధి ధ్రువీకరణకు ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశం నేడు కూడా కొనసాగగలదట

ఇస్లామాబాద్ జులై 10—

సిమ్లా ఒప్పందం ధ్రువీకరణకు నేడు ఇస్లామాబాద్‌లో ప్రారంభమైన పాకిస్తానీ జాతీయ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఒప్పందంపట్ల దాదాపు సభ్యులందరూ హర్షం వెలిబుచ్చినట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

జాతీయ అసెంబ్లీ సమావేశం రేపటి వాయిదా పడినట్టు కూడా అ రేడియో తెలియజేసింది.

డుట్టో పీపుల్స్ పార్టీకి చెందిన ఒక సభ్యుడు జఫ్రుల్ ఇస్లామ్ ఇస్లామాబాద్ సభ్యుడు మాత్రం ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించినట్టు ఆ రేడియో తెలియజేసింది.

ఒప్పందాన్ని ఆమోదించడంపిందిగా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సిమ్లా ఒప్పందం ఎవరికీ విజయం కాదని, అందులో పాకిస్తాన్ వ్యతిరేకంగా ఏమీ లేదని న్యాయశాఖ మంత్రి క్వాసూరి చెప్పాడు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ సమస్యను సమీక్షించి ఉన సంహరించడానికి లేదా కాశ్మీర్ సమస్యకు తీర్మానకారిత్వానికి ఈ ఒప్పందం ఉదేశించలేదని పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి మహమూద్ అలీ క్వసూర్ అన్నారు.

ఇస్లామాబాద్‌లో పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో సిమ్లా ఒప్పందం ధ్రువీకరణను కొనసాగిస్తూ తీర్మానాన్ని అయన ప్రతిపాదిస్తూ, రాజీ ప్రయత్నాలు పూర్తికా విఫలమైనప్పుడే యుద్ధాలు జరుగుతాయని, ప్రత్యక్ష శాంతియుత సంబంధాలు కావాలని కోరితే పాకిస్తాన్ కూడా అందుకు సుముఖత చూపించాలని అన్నారు

పాకిస్తాన్ ఎన్నడు ఇండియాపై దాడి చేయలేదని, ఏ దేశంపైన దురాక్రమణ ఉద్దేశాలు పాకిస్తాన్‌కు లేవని అయన అన్నారు.

అంతర్జాతీయ పరిహద్దును ఇండియా గౌరవించితే, అటు పాకిస్తాన్ ఎటువంటి సరైన దురుద్దేశాలు కావడమని అన్నారు

పాకిస్తాన్ ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమత్వ ప్రతిపత్తిని గౌరవించడమని ఇండియా అంగీకరించినందుకు సమస్యలు పరిష్కారానికి ద్వైపాక్షిక చర్చలు జరగాలని పేర్కొన్నదని అన్నారు.

కాశ్మీర్ ప్రజల తమ భవిష్యత్తును నిర్ణయించుకోవలని పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి అన్నారు.

యుద్ధఖైదీల సమస్య

యుద్ధఖైదీల సమస్యను గురించి పాకిస్తాన్ న్యాయశాఖ మంత్రి ప్రస్తావించారు. ఈ సమస్యపై అంతర్జాతీయ న్యాయసిద్ధాంతాలు సుస్పష్టంగా వున్నాయని భారతదేశం పాటించి జనీవా ఒప్పందం కింద యుద్ధ ఖైదీలను ఇండియా అప్పగించి తీరాలని అన్నారు.

పార్టీ విభేదాలున్నప్పటికీ జాతీయ సమస్యపై ఏకాభిప్రాయం ప్రకటిస్తే సిమ్లా ఒప్పందాన్ని ఏకగ్రీవంగా ఆమోదించగలరనే ఆశాభావాన్ని అయన వ్యక్తపరచారు.

సమావేశం వాయిదా

పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం రేపటికి వాయిదా పడింది. ఈ సమావేశం భారత కాలమానం ప్రకారం రేపు ఉదయం 9.30 గంటలకు జరుగుతుం

(మిగతా 3 వ పేజీలో)

కాంగ్రెసు కొత్త వార్కింగ్ కమిటీ బోర్డు

న్యూఢిల్లీ, జులై 10— కాంగ్రెసు అధ్యక్షుడు కొత్తగా కేంద్ర వర్కింగ్ కమిటీ బోర్డు సభ్యుల పేర్లను ప్రకటించారు. పాత ప్రకటించిన బోర్డులో మార్పులు ఏమీ లేవు నేడు తిరిగి నామినేట్ అయినవారు

శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ జగజీవన్ రామ్, శ్రీ వై. బి. చవాన్, శ్రీ వసంతదాదా పాటిల్, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, శ్రీ డి. పి. మిశ్రా, శ్రీ పి. సుబ్రహ్మణ్యం, శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్.

కేంద్ర క్రమశిక్షణ సంఘం కమిటీకి కొత్త సభ్యుల పేర్లను పార్టీ ప్రెసిడెంట్ ప్రకటించారు:

శ్రీ పశ్చిమ్ అలీ అహమ్మద్, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కొలాడు మలయ్య, దర్బారాసింగ్, ఎం. చంద్రశేఖర్.

బోధనభాష విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వైఖరి

అసెంబ్లీలో పలువురు సభ్యుల ఆందోళన

విజయవాడ లయోలా కాలేజి పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రంగా మూర్చాలన్న విజ్ఞప్తిని పరిశీలిస్తున్నట్టు విద్యామంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 10—

రాష్ట్ర శాసనసభలో నేడు పెక్కుమంది సభ్యులు బోధనా భాష విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానంపట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ, దాన్నిగురించి సదుగ్ర చర్చ జరపడానికి అవకాశం కల్పించాలని కోరారు.

విజయవాడలోని ఎస్ ఆర్. ఆర్., సి.వి.ఆర్. కాలేజీని పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రంగా మూర్చాలన్న విజ్ఞప్తి గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు నేడు అసెంబ్లీలో మంత్రి తెలియజేశారు.

శ్రీమతి జి. కమలాదేవి వేసిన ఒక ప్రశ్న ప్రధానంగా పట్టణాలను సభ్యులకు ఇవ్వవలసిన సమాధానాన్ని వెల్లడించారు.

ఈ విషయమై కొంచెంసేపు చర్చ జరిగిన తర్వాత విద్యా మంత్రి శ్రీ భాగం శ్రీరామమూర్తి మాట్లాడుతూ తాను సమాధానం చెప్పడం కష్టమని అన్నారు

అంతట స్పీకర్ శ్రీ ఏ. రంగారెడ్డి ఈ విషయమై అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పడానికి వీలుగా ముఖ్యమంత్రికి అవకాశం కల్పిస్తున్నట్టు ప్రకటించారు. ఈ సమస్యపై చర్చను వాయిదా వేయడానికి స్పీకర్ నిర్ణయించారు.

పరిశ్రమలలో అనగా ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ భాగం శ్రీరామమూర్తి బదులు చెబుతూ, నియర్ కాలేజీల విద్యార్థులకు ఎక్కడ కల్పించాలనే విషయం ఎన్నుకొనే స్వేచ్ఛను కల్పించే విషయమై ప్రభుత్వం పరిశీలించలేదని ప్రకటించారు.

అన్ని కాలేజీలలో తెలుగుతో పాటు ఇంగ్లీషులో కూడా తరిగితుంటే ప్రభుత్వం నిర్ణయకాలదని అయితే ఇంగ్లీషు మీడియంలో ప్రవేశాన్నికోరే విద్యార్థుల సంఖ్యను

(మిగతా 3వ పేజీలో)

లోకం తీరు

"నాకు దయంగా వుంది. మా పిల్లలందరూ ప్యాసయ్యారు. ఇప్పుడు దీళ్ళని చదివించలేక ఆయన ఏ ఆఫీసాయిత్యం చేస్తారో ?"

శాసనమండలికి శ్రీ వి.వి. రాఘవాచారి తిరిగి ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 10— తెలంగాణా పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గం నుంచి శ్రీ వి. పి. రాఘవాచారి అక్టోబరు, నెలాఖరిలో శాసనమండలికి వేసు తిరిగి ఎన్నికైనారు

శ్రీ వి. పి. రాఘవాచారికి 2417 ఓట్లు రాగా, అయనతో పోటీచేసిన శ్రీ దిగంబర రావుకు 942, మహమ్మద్ అబ్దుల్‌కు 25 ఓట్లు వచ్చాయి.

మొత్తం 4243 ఓట్లలో 3182 ఓట్లు పోలుకాగా, 148 ఓట్లు చెల్లలేదు. ఈ నియోజకవర్గంలో హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలు వున్నాయి.

ఉపాధ్యాయుల ప్రతినిధిగా శ్రీ వి. పి. రాఘవాచారి శాసనమండలికి ఎన్నికకావడం ఇది రెండవసారి.

శాసన మండలికి శ్రీ రాఘవాచారి తిరిగి ఎన్నికైనందుకు సహాధ్యాయులు శ్రీ తోట రామస్వామి, విద్యామంత్రి శ్రీ భాగం శ్రీరామమూర్తి ఎడుపుడు సభ్యులు అభినందించారు.

సహకార చక్కెర ఫ్యాక్టరీలు మూతపడే ప్రమాదం

కేంద్రం లెవీధర నిర్ణయంవల్ల ఏర్పడిందని అసెంబ్లీలో మంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ జులై 10—

చక్కెర లెవీ ధరను ఉత్తరాది రాష్ట్రాలకు హెచ్చు చేయడం, దక్షిణాది రాష్ట్రాలకు ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు అతి తక్కువగాను నిర్ణయించడంవల్ల రాష్ట్రంలోని సహకార చక్కెర ఫ్యాక్టరీలు మూతపడే ప్రమాదం ఏర్పడిందని పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని ఎనిమిది సహకార ఫ్యాక్టరీలకు ఒక ప్రభుత్వ ఫ్యాక్టరీకి వచ్చే సీజన్‌లో ఒక కోటి రూపాయల వరకు నష్టం వచ్చే ప్రమాదం వుందని, ఇప్పుడు ఈ ఫ్యాక్టరీలలో వాడుకు లక్షల క్వింటాళ్ళ చక్కెర నిల్వలు వున్నాయని ఈ చక్కెరపై మరో 60 లక్షల నష్టం వస్తుందని అయన చెప్పారు

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చాలా అందోళనకరమైన విషయమని, ఈ ధరల ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు సమానంగా నిర్ణయించాలని, జరిగిన అన్యాయాన్ని సవరించాలని ముఖ్యమంత్రి అన్నారే ప్రధానమంత్రి కోరారని, ప్రభుత్వం ప్రస్తావిస్తే. పట్టుదలతో కృషిచేసి ఈ అన్యాయాన్ని తొలగించడానికి ప్రయత్నిస్తుందని మంత్రి చెప్పారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి, శ్రీ వి. రత్నపవనాథ, శ్రీ సి. గోవిందరెడ్డి ప్రతిపాదించిన ఒక సవరణ తీర్మానానికి సమాధానంగా మంత్రి పై విధం చెప్పారు.

కేంద్ర నిర్ణయంవల్ల రాష్ట్రంలోని ఎనిమిది సహకార ఫ్యాక్టరీలకు ఉత్తరాదిలోనే ఎక్కువ ధర నిర్ణయించినందువల్ల ఆ ఫ్యాక్టరీలు పోటీపడలేక పోతాయని అందువల్ల రైతులు చెరకు పండించేటప్పుడు చక్కెర ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోవడమే కాకుండా ఫ్యాక్టరీలు మూతపడిపోతాయని మంత్రి చెప్పారు.

కేంద్రం ఏ ప్రాతిపదికపై ఈ ధరను నిర్ణయించిందో అంతుబట్టడం లేదని, ఇందువల్ల మన రాష్ట్రంలో ఫ్యాక్టరీలకు రైతులకు దెబ్బతగిలి, ఏ మయినదారులైనా ప్రయోజనం వుంటుందేమో అయన అన్నారు.

అంతకుముందు శ్రీ నారాయణరెడ్డి తీర్మానంపై మాట్లాడుతూ, ఉత్తరాది రాష్ట్రాల చక్కెర ఫ్యాక్టరీల యజమానులు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, అక్కడి ఎక్కువ ధర నిర్ణయించేటట్లు చేసుకొన్నారని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ లెవీ ధరను నిర్ణయించడంవల్ల, ఫ్యాక్టరీలు పోయినసారి ఇచ్చిన ధరను కూడా వచ్చే సీజన్‌లో రైతులకు చెల్లించడంవల్ల తత్ఫలితంగా తీవ్ర పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.

ముఖ్యమంత్రి, పరిశ్రమల మంత్రి రేపు ఢిల్లీ ఈ విషయమై ప్రధానితో చర్చించి, తగిన చేపట్టటం చూడాలని శ్రీ రత్నపవనాథ సూచించారు.

హరిజన, గిరిజనులకు మరి 55 వేల గృహాలు

ఈ ఏడాది నిర్మించనున్నట్టు అసెంబ్లీలో మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు వెల్లడి

షెడ్యూల్డ్ కులాలకు, వెనుకబడిన తరగతులకు వేర్వేరుగా అభివృద్ధి సంస్థల స్థాపనకు సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 10—

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల సహకార గృహనిర్మాణ సమాఖ్య ఈ ఏడాది హరిజనులకు, గిరిజనులకు మరి 55వేల ఇళ్ళను నిర్మించి ఇవ్వనున్నట్టు తన శాఖ పద్దులను ప్రవేశపెడుతూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు వెల్లడించారు.

మొత్తం 55,546 ఇళ్ళు నిర్మించాలని సంకల్పించడం జరిగింది. ఇప్పటికే అయిదువేల ఇళ్ళ నిర్మాణం పూర్తయింది. మిగతా ఇళ్ళ నిర్మాణం వివిధ దశలలో వున్నదని ఒక్కొక్క ఇంటికి 1800 రూపాయలు కేటాయించడం జరిగినదని మంత్రి పేర్కొన్నారు.

ఈ పథకానికి ఇప్పటికాగల మొత్తం పదికోట్లను జీవితబీమా సంస్థ నుంచి అప్పుగా సమకూర్చడం జరిగింది.

61,64 కోట్ల అప్పులో 94 వేల ఎకరాల భూమిని సేకరించి, 15 లక్షలమంది వ్యవసాయ కూలీలకు ఇళ్ళ స్థలాలను కేటాయించి ఎక్కడ నాలు సంవత్సరాల లోపల అమలు జరుగుతుందని మంత్రి చెప్పారు.

1971–72 లో 1,51 కోట్ల అప్పుతో 34,588 కుటుంబాలకు ఇళ్ళస్థలాలు కేటాయించడం జరిగిందని కూడా శ్రీ మండలి వెంకట కృష్ణారావు తెలిపారు.

షెడ్యూల్డ్ కులాలకు ఒకటి, వెనుకబడిన తరగతులకు మరొకటి రెండు అభివృద్ధి సంస్థలను స్థాపించాలని ప్రభుత్వం సంకల్పించినదని రిజర్వుబ్యాంకు, జీవితబీమా సంస్థ జాతీయ సహకార అభివృద్ధి సంస్థ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థ, వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, తదితర సంస్థల నుంచి ఈ రెండు సంస్థలు వనరులు సమీకరించుకొనాలని మంత్రిచెప్పారు.

సంక్షేమ శాఖలను పునర్వ్యవస్థీకరించి, సాంఘిక సంక్షేమ విధానానికి కొత్తస్వరూపమిచ్చి, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్రజ్యోతి

ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి

ఆపన్నుల కిచ్చే ప్రతి రూపాయి

అమోఘమైన ఒక పూజా పుష్పం

అగ్నిబాధితులను మించి

నేడు ఆపన్నులెవరు ?

మీ నిరాకాలు వెంటనే పంపండి

రాష్ట్రపతి శ్రీ గిరి టెహరాన్ ఆగమనం

టెహరాన్, జులై 10— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అఫ్ఘానిస్థాన్ వెళుతూ మరికొన్ని గంటలు టెహరాన్‌లో ఆగారు. ఆయన ఇక్కడ రెండుగంటలపాటు వుంటారు.

ఏమాత్రాయంలో భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని ఇరాన్ ప్రధాని అమీర్ హోవీదా, విదేశాంగ మంత్రి అబ్బాస్ అలీ ఖాలటి బరీలు కలుసుకున్నారు.

1972 జులై 11 మంగళవారం
శ్రీ విరోధి నామ సంవత్సర ఆషాఢ శుద్ధ పాడ్యమి
పాడ్యమి: రా॥ 11-03 పూర్వమి: సా॥ 3-06
వర్జ్యం: రా॥ 10-43 నుంచి 12-27 వరకు

* * *

1972 జులై 12 బుధవారం
శ్రీ విరోధినామ సంవత్సర ఆషాఢ శుద్ధ విదియ
విదియ: రా॥ 0-42 పూర్వమి: సా॥ 2-13
వర్జ్యం: రా॥ 2-52 నుంచి 4-27 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

శోచనీయ పరిస్థితి

మన డాక్టర్లు, ఇంజనీర్లు, టెక్నీషియన్లు, సైంటిస్టులు మున్నగువారు, అవకాశం దొరికితేచాలు, విదేశాలకు ఎందుకు వెళ్ళిపోతున్నారు?

మన దేశంలో కంటె విదేశాలలో వారికి అధిక వేతనాలు లభిస్తున్నాయి. ఇక్కడకంటె అక్కడ సుఖజీవనానికి అధికంగా అవకాశాలున్నాయి.

అయితే, కేవలం అధిక వేతనాలను కోరి, అధిక సుఖాలను కోరి, వారు పరదేశాలకు వెళ్ళిపోతున్నారని చెప్పలేము. ఎంతటి సంపన్న దేశమైనా పరదేశం పరదేశమే; ఎన్ని సుఖాలతో కూడినా, అక్కడ జీవితం ప్రవాస జీవితమే. తల్లితండ్రులకు దూరంగా, ఇతర బంధువర్గానికి దూరంగా, మిత్రులకు, పరిచితులకు దూరంగా అక్కడ బ్రతకాలి. ఇంతేకాదు ఎంత ప్రయత్నంచేసినా, చెదురుగా తప్ప అక్కడ తమ బ్రతుకులు వేరుతన్నలేవు.

అయినా, ఏదేటా కొన్ని వేలమంది విదేశాలకు వెళ్ళడం ఇక్కడ తమకు భవిష్యత్తు లేదన్న నమ్మకంతోనే. ఇక్కడ ఉద్యోగాలు దొరకవు; దొరికితే, అతి కష్టంమీద మాత్రమే. అందుకు ఎవరినో ఒకరిని ఆశ్రయించాలి; పదిగాపులు కాయాలి; కాళ్ళా వేళ్ళా పడాలి; మతాన్ని, కులాన్ని, కాళ్ళను, లేదా వెనుక బడినతనాన్ని ఆధారంచేసుకోవాలి; రాజకీయపు పలుకుబడి ఎదైనా వుంటే, దాన్ని వినియోగించుకోవాలి; కొన్నికొన్ని సందర్భాలలో ఎవరికోఒకరికి ఎంతో కొంత ముడుపు చెల్లించుకోవాలి కూడా.

చివరికి ఏదో ఒక ఉద్యోగం దొరికితే, దానికి తాము నేర్చిన విద్యతో, తాము పొందిన శిక్షణతో ఎంతమాత్రం సంబంధం లేకపోవచ్చు. తమ విద్యతో, తమ శిక్షణతో సంబంధంలేని ఉద్యోగం బ్రతుకుపైనే వెగటు పుట్టించవచ్చు.

తక్కినవారి కంటె ప్రతిభావంతులైన విద్యాధికులకు దేశంలో పరిస్థితులు మరింత దుస్సహమైనవిగా పరిణమిస్తున్నాయి. దేశంలోనే వుండి, దేశానికి ఏదో సేవచేయాలన్న ఆసక్తి వారికుంటే, అది చచ్చిపోవడానికి ఎంతోకాలం పట్టడం లేదు.

ప్రతిభకు అగ్ర ప్రాధాన్యం వుండవలసిన వైజ్ఞానిక, సాంకేతిక, పరిశోధక రంగాలలో సయితం అనేక సందర్భాలలో ఘోరాన్యాయాలు జరుగుతున్నాయి. అక్కడ కూడా తిరిగి మతాభిమానాలు, కులాభిమానాలు, కాళాభిమానాలు, భాషాభిమానాలు, ప్రాంతీయాభిమానాలు మొదలైనవి బలీయంగా పని చేస్తున్నాయి. ఇంతేకాక, కీలక స్థానాలలోని వారు తమ చేతికింద పనిచేస్తున్నవారు తమ కంటె ఎక్కువ పేరు ప్రఖ్యాతులను ఎక్కడ సంపాదించుకొంటారో అని వారిపట్ల ఈర్ష్యా విద్వేషాలను పెంచుకొనడం, వారిని తొక్కిపెట్టడం కొన్ని సందర్భాలలో జరుగుతున్నది. ఇది అప్పుడప్పుడు ఆత్మహత్యలకు దారితీస్తున్నది.

పరిస్థితులు ఇంత ఘోరమైన స్థితికి దిగజారబట్టే మన విద్యాధికులు విదేశాలకు తరలి వెళ్ళిపోతున్నారు. "దేశానికి మీ సేవలతో అవసరం వున్నది" అనే విజ్ఞాపనలు పాటించి, విదేశాలలో తమ ఉద్యోగాలను వదలుకుని, స్వదేశానికి తిరిగివచ్చినవారు సయితం త్వరలో విరాళా నిస్పృహలకు లోనై, తిరిగి వెనుకకు వెళ్ళిపోతున్నారు. ఇట్టి వారిలో పరికొత్త ప్రముఖుడు ఢిల్లీలోని సఫ్దర్ జంగ్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ ఎస్. సన్యాల్.

పసిపిల్లల గుండె జబ్బుల వైద్యంలో అమెరికాలో ప్రత్యేక శిక్షణపొందిన పదిమంది భారతీయులలో డాక్టర్ సన్యాల్ ప్రథమపుడు అక్కడనే మంచి ఉద్యోగాన్ని చేస్తూ, దాన్ని విడిచిపెట్టి, ఆయన స్వదేశానికి వచ్చాడు. ఎంతగా పోరినా, ఇక్కడ తనకు లేదరేటరీ సౌకర్యాలను కలిగించలేదని, ఇతర విధాలకూడా తన కృషికి సదుపాయాలు కల్పించలేదని విస్పృహచెంది, తన ఉద్యోగానికి రాజీనామాపెట్టి, తిరిగి అమెరికాకు వెళ్ళడానికి ఆయన నిర్ణయించుకున్నారు.

ఈ నిర్ణయం సందర్భంలో ఆయనకు ఒకేఒక విచారం— ప్రస్తుతం తన పర్యవేక్షణకింద చికిత్సపొందుతున్న పద్నాలుగు బాలబాలికలను గురించే! మనం విచారించవలసింది ఈ పద్నాలుగు రిని గురించి మాత్రమే కాదు; ఆయన ప్రత్యేక వైద్య ప్రావీణ్యాన్ని ముమ్ముందు కోల్పోతున్న వేలాదిని గురించి కూడా!

ఈ అనుపత్రి నుంచి అమెరికాకు తిరిగివెడుతున్న వారిలో డాక్టర్ సన్యాల్ మొదటి ప్రముఖుడు కాదు, బహుశా చివరి వాడు కూడా కాదు.

ఈ శోచనీయ పరిస్థితులు తొలగకపోతే, మన దేశంలో మిగిలేది విదేశాలకు వెళ్ళడానికి సాహసించలేని విద్యాధికులే కావచ్చు; వెళ్ళినా, అక్కడ రాణించలేని వారే కావచ్చు. మేధకు, ప్రతిభకు గుర్తింపులేని దేశం సాధించగల ప్రగతి దాదాపు శూన్యం.

డి.ఎం.కె. ప్రభుత్వం

కూలత్రోయాలనే సంకల్పం లేదని కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, జులై 10— తమిళనాడులో డి.ఎం.కె. ప్రభుత్వాన్ని కూలత్రోయడంలో తమ పార్టీకి ఆసక్తి లేదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. డి శర్మ అన్నారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రకటన పై వ్యాఖ్యానిస్తూ, రాష్ట్రం సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని మాత్రమే తాము కోరుతున్నామని, హింసాయుత తర్కంకు స్వస్తి జరగాలని అన్నారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రకటన పై వ్యాఖ్యానిస్తూ, రాష్ట్రం సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని మాత్రమే తాము కోరుతున్నామని, హింసాయుత తర్కంకు స్వస్తి జరగాలని అన్నారు.

"ప్రపంచ సంస్థలలో బంగ్లాకు సభ్యత్వం"

ఇండియా, పోలెండ్ సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి

వార్సా, జులై 10— బంగ్లాదేశ్‌ను ఐక్యరాజ్య సమితిలోను, ఇతర ప్రపంచ సంస్థలోను చేర్చుకోవాలని ఇండియా, పోలెండ్‌లు ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశాయి. వాస్తవ పరిస్థితిని గుర్తించ నిరాకరించే ఎట్టిప్రయత్నాలైనా ఉపఖండంలో ఉద్రిక్తతకు, అస్థిరతకు మాత్రమే దోహదపడగలవని ఆ ప్రకటన చెప్పింది.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్ పోలెండ్ పర్యటన ముగిసిన సందర్భంగా, ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

ఉపఖండంలో మన్నర శాంతికి, ఇరుగు పొరుగు దేశాలతో సహృద్భావపూరిత సంబంధాలు పెట్టుకోవడానికి ఇండియా చేస్తున్న కృషికి పోలెండ్ మద్దతు ప్రకటించింది.

సిమ్లా కుదిరిన ఇండో-పాకిస్తాన్ ఒప్పందంపట్ల హర్షం ప్రకటించింది.

ఈ పంథా స్వరూపానికి అనుగుణంగా అన్ని సమస్యలు శాంతియుతంగా ద్వైపాక్షికంగా పరిష్కారం కాగలవన్న ఆశాభావం సంయుక్త ప్రకటన వ్యక్తంచేసింది.

ఉప ఖండంలో త్వరితంగా పరిస్థితి సాధారణమవాలని ఈ ఖండంలో శాంతియుత ప్రజాస్వామిక అభ్యుదయకర పరిణామాలకు ఇది దోహదం కావాలని ఇండియా, పోలెండు ఆశించాయి.

ఉభయదేశాల మధ్య సాన్నిహిత్య ప్రవర్తనపై ఏకాభిప్రాయం వున్నట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

ఇండియా-పోలెండ్ సర్వులు మైత్రీ పూర్వకంగా, స్నేహంతో పరస్పరవగాహనతో జరిగినవని అందులో వుంది.

ఉత్తర వియత్నాంపై బాంబింగ్ తర్కలను ప్రకటన ఖండించింది. బయటివారి జోక్యాన్ని ఖండించింది. ఇండోచైనా నుంచి విదేశీ సేనలు వైదొలగాలని కోరింది.

యూరప్‌లో వర్తమాన పరిణామాల గురించి పోలిష్ నాయకులు భారత మంత్రికి వివరించారు.

సమితిలో రెండు జర్మనీలకు స్థానం

అర్థవంతగా భారీలో సమితిలో రెండుజర్మనీలకు సభ్యత్వం ఇవ్వాలని ప్రకటనలో మాదిరి తర్కించడం జరిగింది.

ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక రంగాలలో సహకారం అభివృద్ధి విషయాలకు ఇండో-పోలిష్ కమిషన్ ఏర్పడినట్టు పేర్కొన్నారు.

శ్రీ సింగ్ పారిస్ పయనం

శ్రీ స్వర్ణసింగ్ పోలెండ్ పర్యటన ముగించుకొని విన్న పారిస్‌కు వెళ్ళారు.

పోలిష్ నాయకులతో కూడ రాజకీయ, ఆర్థిక, సాంకేతిక సహకారం గురించి పెక్కు అంతర్జాతీయ సమస్యలు గురించి చర్చించాలని శ్రీ సింగ్ వార్సా విమానాశ్రయంలో విలేకరులకు చెప్పారు.

రాష్ట్రపతి తిరుగు ప్రయాణం

విక్టోరియా, జులై 10— భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, యుగోస్లావియా పర్యటన ముగించుకొని విక్టోరియా మీదుగా ఢిల్లీకి ప్రయాణమైనారు. అయితే విక్టోరియా అంతర్జాతీయ విమానాశ్రయంవద్ద ఉదయము మెరుపులతో కూడిన వెనుగాలి, వాన రావడంతో శ్రీ గిరి విమానం మార్గం మళ్ళించవలసి వచ్చింది.

యుగోస్లావియాలోని పులా విమానాశ్రయం నుంచి శ్రీ గిరిని తీసుకొని బయలుదేరిన భారత విమానం వైపరీత్య వాతావరణంవల్ల బ్రిటిష్ విమాన స్థావరంవద్ద దిగవలసి వచ్చింది.

సిమ్లా సంధి పట్ల సంయుక్త ప్రకటనలో టిటో హర్షం

బ్రియోని, జులై 10— పాకిస్తాన్‌తో తర్పులకు ఇండియా దొరవ తీసుకున్నందుకు హర్షం ప్రకటిస్తూ, సిమ్లా ఒప్పందం ఉభయ దేశాల ప్రయోజనాలకు, ప్రపంచ శాంతికి శుభదాయకం అని పేర్కొన్న విడుదలైన ఇండియా-యుగోస్లావియా సంయుక్త ప్రకటనలో టిటో అభివర్ణించారు. "ద్వైపాక్షికత్వం" మూర్తీభవించిన ఇందిరా గాంధీ, టిటోల సమావేశం ఫలితంగా ఉపఖండంలో శాంతి నెలకొనడానికి దోహదపడగలదని టిటో అన్నారు.

ఇండో-పాక్ సంధిపట్ల చైనా ప్రధాని హర్షం

"ఆసియాలో ఉద్రిక్తత సడలింపుకు దోహదపడగల సంఘటన" అని అభిభాషణ

పీకింగ్, జులై 10— సిమ్లాలో ఇటీవల ఇండియా-పాకిస్తాన్‌లమధ్య కుదిరిన ఒప్పందంపట్ల చైనా ప్రధాని చౌఎన్-లై హర్షం ప్రకటించారు. ఇది ఆసియాలో ఉద్రిక్తత సడలింపుకు దోహదపడగల నూతన పరిణామాలలో ఒకటిగా ఆయన పేర్కొన్నారు.

మరి రెండు నూతన పరిణామాలు— జపాన్‌లో ఉదారవాద నాయకత్వాన నూతన ప్రభుత్వం ఏర్పడడం, కొరియా ఏకీకరణ సమస్యపై ఉభయ కొరియాల మధ్య ప్రాథమిక ఒప్పందం కుదరడం అని చౌఎన్-లై పేర్కొన్నారు.

ఎమెసీ ప్రతినిధివర్గం గౌరవార్థం జరిగిన విందులో మాట్లాడుతూ చౌఎన్-లై పై విషయాలు ప్రస్తావించారు.

పీకింగ్‌లోని గ్రేటహాల్‌లో జరిగిన ఈ వేడుకలో ప్రసంగిస్తూ చౌఎన్-లై, బాంబింగ్ ద్వారా, ఉత్తర వియత్నాం రేవులవద్ద మందుపాతర్లు దింపడం ద్వారా ఇతరత్రా ఆంక్షలు మున్నగు యుద్ధతర్కలు, బెదిరింపుల ద్వారా నిరోధిత వియత్నాం ప్రజలను అదుపుగొట్టి లొంగతీసుకోవాలని కానిపించడమైతే అమెరికా ఆశం పొందకూడదని అన్నారు.

మీడియా మిత్రులు అమెరికా తర్కలను ఉమ్మడి ఉద్యమం, సమష్టి ప్రతిఘటనతోవున్న వియత్నాం, ఇతర ఇండో-చైనా ప్రజలలో చైతన్యాన్ని మరింత ప్రదీప్తం చేయగలవని ఆయన అన్నారు. వియత్నాం ప్రజలకు చైనా ప్రజలు, ప్రపంచ ప్రజలు తుదకంటా మద్దతు ఇవ్వగలరని, సామరస్యాతిగా విజయం సాధించగలరని అన్నారు.

జపాన్‌తో సంబంధాలు

దాదాపుగా ఎనభైవర్షాల వైరభావంతో వున్న జపాన్ మాజీ ప్రధాని ఇసాకు సాటో ప్రభుత్వం చివరికి మధ్యలో నే ఒకసంతకాన్ని తప్పనిసరిగా ప్రధాని చౌఎన్-లై అన్నారు.

జులై ఏడున ఏర్పడిన ఉదారవాద ప్రభుత్వం చైనాతోపాటు మధ్య మామూలు సంబంధాలు ఏర్పడడానికి తగిన తర్కలను త్వరగా తీసుకోగలమని ప్రకటించినదని ఆయన అన్నారు. ఇది "హర్షించదగిన" పరిణామమని అన్నారు.

జపాన్, కొరియా పరిణామాల గురించి చెబుతూ ఆయన ఇలా అన్నారు.

"అగ్రరాజ్యాలు ఆధిపత్యానికి, జోక్యానికి ప్రజలు వ్యతిరేకమని, తమ దేశంపై పెత్తనం చెలాయించాలన్న అగ్రరాజ్యాల వాంఛను వీరు వ్యతిరేకిస్తున్నారని, తమ వివాదాలను పరస్పరం తర్పుల ద్వారా హేతుబద్ధంగా పరిష్కరించుకోవాలని కోరుతున్నారు. ఇది అత్యంత ప్రశంసనీయమైన ధోరణి. ఈ పరిణామాలు మరొకసారి ఋజువు చేశాయి".

కొరియా ఏకీకరణ శాంతియుతంగా సాధ్యం చేయడానికి దక్షిణ కొరియావారు ఐక్యరాజ్యసమితి సేనలు వెనుతిరగాలని పోరాడారు, "పైచికత్వం" మూర్తీభవించిన జపాన్ దాదాపు జోక్యంధారితనం విడనాడాలని చౌఎన్-లై అన్నారు.

పశ్చిమాసియా పరిస్థితి

పశ్చిమాసియా పరిణామాల గురించి ప్రస్తావిస్తూ ఆయన తమ ప్రధాన ప్రాంతాల విభజనకోసం రెండు అగ్రరాజ్యాలు (అమెరికా, రష్యా) బుద్ధి పూర్వకంగా అక్కడ, అటు యుద్ధ పరిస్థితిగాని లేదా ఇటు శాంతిగాని లేని, పరిస్థితి సృష్టిస్తున్నారని అన్నారు.

రాజకీయ వ్యవహారాలకోసం ఈ రెండు అగ్రరాజ్యాలు పాలస్తీనా ప్రజల ప్రతిఘటన హక్కును, అరబ్ దేశాల భూభాగాలను, వాటి సార్వభౌమాధికారాన్ని పోటీగా బలిపెడుతూ వస్తున్నాయని చౌఎన్-లై ఆరోపించారు.

దీర్ఘకాలిక, అకుంఠితమైన పోరాటాల ద్వారానే పాలస్తీనా ప్రజలు సంపూర్ణ విజయం నిస్సందేహంగా సాధించగలరని, ఆయన అన్నారు.

భూముల అన్యాక్రాంతం నిషేధానికి బిల్లు

చర్చ తర్వాత శాసనమండలి ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 10— వ్యవసాయ భూముల అమ్మకాన్ని, అన్యాక్రాంతాన్ని నిషేధిస్తూ జారీచేసిన ఆర్డినెన్స్ స్థానంలో ప్రవేశపెట్టిన బిల్లును నేడు శాసనమండలి కూడా ఆమోదించింది.

క్రిందటి వారంలో ఈ బిల్లుపై సమగ్ర చర్చ జరిగింది.

జనసంఘం, కమ్యూనిస్టు సభ్యులు మాచించిన సవరణలను సభ త్రోసిపుచ్చింది.

ఈ బిల్లును క్లాజువారీ చర్చ జరిగిన తర్వాత సభ ఆమోదించింది. విద్యామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు బదులుగా ఈ బిల్లును ప్రతిపాదించారు.

పట్టణ ఖాళీస్థలాల బదిలీ నిషేధం బిల్లు

పట్టణ ప్రాంతాలలో ఖాళీ భూములను అమ్మడాన్ని, అన్యాక్రాంతం చేయడాన్ని నిషేధిస్తూ జారీచేసిన ఆర్డినెన్స్ స్థానంలో ప్రవేశపెట్టిన బిల్లును శాసనసభ ఆమోదించిన రీతిగా నేడు శాసనమండలి కూడా ఆమోదించింది.

పట్టణ ప్రాంతాలలో అమలుపై గరిష్ఠ పరిమితిని విధిస్తూ శాసనం చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారాలను అప్పగించిన మనం అమలుపుచ్చుచుండు సమయం ఈ బిల్లును తీసికొని వచ్చే హక్కును కలిగివున్నదని మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

ఈ మేరకు గతంలో మన శాసనసభలు ఒక తీర్మానం చేసిన విషయాన్ని ఆయన జ్ఞప్తికి తెచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తరపున విద్యాశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఈ బిల్లును ప్రతిపాదించారు.

కేంద్రానికి ఒకసారి దత్తం చేసిన అధికారాలు మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వానికి రావనే నంకయాన్ని వ్యక్తపరచినప్పుడు ప్రతిపక్ష సభ్యులు వ్యక్తంచేయగా శ్రీ భాట్టం పై విధంగా వివరణ చేశారు.

ఖాళీ భూముల అన్యాక్రాంతాన్ని నిషేధిస్తూ బిల్లు లేవనానికి రాష్ట్రపతి నుంచి కేంద్ర సమ్మతి అనుమతి తీసుకోవడం జరిగిందని శ్రీ భాట్టం అన్నారు.

ఈ బిల్లును కాంగ్రెసు సభ్యులందరు హృదయపూర్వకంగా ఆమోదించలేదని, అందుకు రహస్య ఓటింగ్ పెట్టి, సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోగలరా? అని జనసంఘం సభ్యుడు శ్రీ పి. పూడి యజ్ఞనారాయణ ప్రశ్నించారు.

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ పి. రామగోపాలనాయుడు తర్కలో పాల్గొంటూ ఈ బిల్లు ఆశాస్త్రీయంగా, అసమగ్రంగా వున్నదని విమర్శించారు. ఈ బిల్లువల్ల పరోక్షంగా వస్తుకారులు రైతులకు నష్టం కలుగుతుందని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర మాట్లాడుతూ, పనిరాలలోవున్న రాజ ప్రాసాదాలను, రాజభవనాలను కూడా ఈ బిల్లు పరిధి నుంచి తొలగించవలసిన మాదంటారు.

శ్రీయుతులు డి. సూర్యనారాయణరెడ్డి, పి. రంగారెడ్డి, కె. నాగయ్య, ఏలూరి రాజు రామకృష్ణయ్య కె రోశయ్య, బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

గుప్తధనం అదుపుకు స్థిరాస్తి స్వాధీనం బిల్లు

వచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్టు శ్రీ చవాన్ వెల్లడి

బొంబాయి, జులై 10— విక్రయ దస్తావేజులో పేర్కొన్న విలువనుబట్టి స్థిరాస్తి స్వాధీనం చేసుకోవడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టనున్నదని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు చెప్పారు.

మహారాష్ట్ర పత్రికా రచయితల సంఘం వద్ద పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ చవాన్ పై విషయం తెలిపారు.

ప్రభుత్వం అమోదించిన్న వాంచూ కమిటీ సిఫారసులలో ఇది ఒకటని పేర్కొన్నారు.

ఈ బిల్లు ఉద్దేశం— గుప్తధనాన్ని అదుపుచేయడమని శ్రీ చవాన్ అన్నారు.

గుప్తధనంలో ఎక్కువభాగం స్థిరాస్తులు, ఆభరణాలు, విలువ వస్తువులు. దొంగ సరకు రవాణా కార్యకలాపాలపై పెట్టుబడిగా వున్నదని తన అభిప్రాయమని మంత్రి చెప్పారు.

కేంద్రం వాంచూ కమిటి సిఫారసులను ఇంకా పరిశీలిస్తూ వున్నదని, కొంత పరిమితి మేరకు మించిన ఆభరణాలు, నగానట్రాపై పన్ను విధించవలసివుంటుందని తన అభిప్రాయమని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడైన ప్రభుత్వం కొత్తగా దరిదాపులైన వారిపద్ద వున్న అదనపు నగానట్రా ఇంకా ఆభరణాలు వెలికి తీయడానికి గూఢచారి యంత్రాంగం ఏర్పాటు చేసుకోవలసి వుంటుందని శ్రీ చవాన్ అన్నారు.

ఇరాక్ నిర్ణయంపట్ల బంగ్లా మంత్రి హర్షం

న్యూఢిల్లీ, జులై 10— బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అజీజ్ పమదీ నూతన రాజ్యాన్ని ఇరాక్ గుర్తించడంవల్ల హర్షం ప్రకటించారు.

ఈ ముస్లిం దేశం చూపిన మార్గాన్ని పాకిస్తాన్ అనుసరించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఇరాక్ నిర్ణయంవల్ల వచ్చిన ఆసియా, ఆఫ్రికన్ దేశాలలో గందరగోళాన్ని వృసం కడానికి పాకిస్తాన్ చేసిన ప్రయత్నం విఫలమైందని అయన వ్యాఖ్యానించారు.

జనవీక్షణం

చిల్లర కొరతవల్ల మార్కెట్టులో కలుగుతున్న చిక్కులు, చికాకులు

ఇటీవల నెలంతా తరచుగా చిల్లర నాణెముల కొరత వల్ల ఎంతో ఇబ్బంది కలుగుతున్నది. చిల్లర విరివిగా అందకపోవడం వల్ల మార్కెట్ల పరిస్థితులో చిక్కులు నానాటికీ పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా హోటల్స్, కిరాణా దుకాణాల వద్ద, బస్సు ప్రయాణాలు మొదలయిన సందర్భాలలో ఈ చిక్కులు తీవ్రంగా ఎదురవుతున్నాయి.

ఇందువల్ల వస్తువుల క్రయవిక్రయాలు సాఫీగా జరగకపోవడం సహజం. చాలాచోట్ల "చిల్లర చూచుకొని కాఫీ త్రాగండి" అనే బోర్డులు ప్రత్యక్షమవుతున్నాయి. ఉదాహరణకు మార్కెటుకు వెళ్ళి ఎద్దైనా వస్తువు 70 పైసలకు తీసుకొని రూపాయి నోటు ఇస్తే ఆ 30 పైసల చిల్లర ఇవ్వడానికి కూడా అనుకూలంలేని పరిస్థితులు అసంఖ్యాకంగా వుంటున్నాయి. కొనుగోలుకు ముందే చిల్లర వుందండీ అని అడగడం కూడా తరచుగా జరుగుతున్నది.

అసలే చిల్లర కొరతవల్ల కటువుగా వున్న ఈ క్లిష్ట పరిస్థితిలో అనుగుణంగా చిల్లరతో నిండుగా వస్తువుల క్రయ విక్రయాలలో ఎంతో యాంత్రికత లోపించవలసి వస్తున్నది.

నోటు ఇచ్చినప్పుడు వ్యాపారి వెంటనే చిల్లర అందించలేకపోవడంవల్ల వ్యాపారం సుగమంగా సాగడానికి అంతరాయం కలుగుతున్నది. వస్తు విక్రయదారులకు అసంతృప్తి కలగడంతో చికాకు కలగడం, అసంతృప్తి పెరగడంతోపాటు కొన్ని సందర్భాలలో తీవ్రమైన వాగ్వివాదాలు తలెత్తడంవంటి పరిణామాలు సయితం జరుగుతున్నవుతున్నాయి.

చిల్లర కొరత దేవుళ్ళపై వ్యవహారంలో వ్యాంకి అధికారులను తగు సరవరా కొరకు అభ్యర్థించడం వారు చేయు ప్రయత్నాలు చేస్తుండండి, చూస్తున్నామని చెప్పడమే కాని ప్రయోజనం శూన్యం.

అసలు ఈ చిల్లర కొరత ఎందుకు ఏర్పడిందో పరిశీలన అవసరం అవసరం.

విత్త్య ప్రకటనీకాన్ని చేరిస్తున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించడం అత్యవసరం, ఇందుకు ప్రభుత్వం వత్తిడి తర్కలు గైకొని, వ్యాపారం సరళి పాడుగా సాగడానికి తోడ్పడగలదని ఆశిస్తున్నాను.

గురిజాల సీతారామయ్య,
అధ్యక్షుడు, హోటళ్ళ యజమానుల సంఘం, తెనాలి.

రాశిఫలం

11-7-1972 మంగళవారం

1894 శక ఆషాఢ 20
రాహుకాలం పా 3.0 ల 4.30
యమగండం: వ 9.0 ల 10.30 ఉద 1.30 3.0
దుర్ముహూర్తం: ఉద గం 8.18 ల 9.10 పుదు రా 11.50 ల 12.40

తిథి పాడ్యమి రాత్రి 11.09 పునర్వసు మధ్యా 3.10 ఉన్నం పెరుగుతుంది, దరిద్ర తిరుగు మార్పు. దానాతగాదాలు పరిష్కరించడానికి, రాజకీయ పనులు పాదపనులు కుదరం, ప్రయాణాలకు లాభం. ఎకువుల విక్రయాలకు, విత్తనాలకు కొనడానికి, చల్లడానికి శుభం.

ఈ నాడు జన్మించినవారు సుఖంగా పనులకు లోబడుతారు. మత్తు పదార్థాల సేవను వ్యాపారం చేస్తారు.

మేషరాశి: ధన లాభం లేదు. కుటుంబంలో శాంతి, ప్రయాణం వలన లాభం విద్యలో ప్రోత్సాహం, స్వేచ్ఛ లభిస్తుంది, లాభరీలు యత్నించడం. భాగస్తులతో వ్యతిరేకత వ్యక్తులలో ప్రోత్సాహం.

వృషభం: ధనలాభం కనబడదు, ప్రధానమైన సమస్యలు తాయిదా వేయడం మంచి, ప్రయాణం అనుకూలిస్తుంది. విద్యలో ప్రోత్సాహం, ఆస్తి సంబంధమైన శుభ వార్తలు. భాగస్తులవలన శాంతి మంచిది.

కన్య మిశ్రమ ఫలం అధికం. విద్యలో ప్రోత్సాహం, వృత్తి ఉద్యోగంలో సహకారం, భాగస్తులతో వ్యతిరేకత, కుటుంబ సుఖం, ధన లాభం, ఖర్చులు పెరుగుతాయి.

తుల ధనాదాయ అభివృద్ధి, ప్రయాణం ఉపయోగం వృత్తిలో ప్రోత్సాహం, విద్యలకు సుఖం. భాగస్తులతో వ్యతిరేకత వ్యాపారంలో లాభం.

వృశ్చికం: ధనలాభంలేదు. ప్రయాణం లాభిస్తుంది. సంతానానికి సుఖం. భాగస్తులతో వ్యతిరేకత, వ్యాపారంలో లాభం. కొన్ని ఎమలలో విజయం.

ధనస్సు: అశుభమైన కాలం. దైనిక కార్యాలను చేపట్టడం మంచి, కుటుంబం వివాదాలు, ధనలాభం, విద్యలకు అవాంతరాలు, వృత్తి ఉద్యోగంలో అధికారుల ఒత్తిడి, భాగస్తులతో వివాదం.

మకరం: కుటుంబ సుఖం హెచ్చు, ధనాదాయం వృద్ధి, ప్రయాణం ఉపయోగం, విద్యలో ప్రోత్సాహం సంతాన సుఖం, వృత్తి, ఉద్యోగంలో అధికారుల ఆదరణ.

కుంభం కుటుంబంలో శాంతి, ధనాదాయం వృద్ధి ప్రయాణం ఉపయోగం, విద్యలో ప్రోత్సాహం, విద్యలవలన సుఖం, పాతన పెట్టుబడులు లాభిస్తాయి. ఉద్యోగంలో సౌఖ్యం, భాగస్తుల వలన సుఖ సంతోషాలు వ్యాపార లాభం.

మీనం: మిశ్రమ ఫలం అధికం, ధనాదాయం వృద్ధి విద్యలో ప్రోత్సాహం. ప్రయాణం అనుకూలం, సంతానం వలన ఆశాంతి, వ్యాపారంలో లాభం. భాగస్తుల వలన సుఖసంతోషాలు.

—చల్లావారు

ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి

విజయవాడ, జులై 10— ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిబాధితుల సహాయార్థం "ఆంధ్రజ్యోతి" ప్రారంభించిన నిధికి నేడు కొత్తగా అందిన విరాళాల వివరాలు ఈ దిగువ ప్రచురిస్తున్నాము:

మొత్తం	85,522.25
మెస్సర్స్ బెజవాడ హోటల్ స్టోర్స్, విజయవాడ	116.00
శ్రీ వి. రామకోటయ్య, విజయవాడ	25.00
శ్రీ శె. వెంకటేశ్వరరావు, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, కాకినాడ	20.00
శ్రీ ఎం. వి. రత్నం, ఏలూరు, ఆంధ్రజ్యోతి, మద్రాసు	10.00
మెస్సర్స్ అనిదం బ్రదర్స్ అండ్ సిస్టర్స్, బాపట్లపాడు	5.02
శ్రీ అరవల్లి సుబ్రహ్మణ్యం, చిలకలూరిపేట	5.00
శ్రీ వై. గోవిందరెడ్డి, హైదరాబాదు	5.00
ఇతరులు	2.15
నేటి మొత్తం	85,710.42

డెమొక్రాటిక్ పార్టీ సదస్సు

విరసన ప్రదర్శనలు జరిగే అవకాశం

మైయామిదాడ్, ఫ్లారిడా, జులై 10— డెమొక్రాటిక్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష పదవికి అభ్యర్థిగా ఎన్నికకావడానికి అవకాశాలు హెచ్చుగా వున్న సౌత్ డకోటా మాజీ గవర్నర్ జార్జ్ మెక్‌గవర్న్ ఇక్కడకు వచ్చారు. ఆయన ఇంకా ప్రారంభమవ్వబోయే పార్టీ సదస్సులో ఆయన పాల్గొంటారు. ఆయన పత్రికా వారితో మాట్లాడుతూ ఈ వారం రోజులు బాహాబాహీపేలేటంతగా పేర్కొన్నారు.

ప్రతినిధుల సంఖ్య పై వ్యాఖ్యలోని అంతరంగిక వివాదం వలన ఆయన ప్రకటన లెక్కించవలసిన ఎన్నికలు కాగల అవకాశాలు లగ్గాయి.

ఈ వివాదం న్యాయస్థానాలకు ఎక్కి స్థాన వుండరాదని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది.

ఫ్లా సదస్సులో ఈ వివాదంపై ఓటింగ్ జరిగే అవకాశం వుంది.

డెమొక్రాటిక్ పక్షపు సందర్భంలో యువకులు నిరసన ప్రదర్శనలకు ఎన్నికలు జరిపేస్తున్నారు.

సెనెటర్ జార్జ్ మెక్‌గవర్న్ డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికకాకపోతే నిరసన ప్రదర్శనలు హింసాయుత వాతావరణంలో జరిగే అవకాశం వుంది.

సాగర్ రిజర్వాయర్ నుంచి కృష్ణాడెల్టాకు నీరు విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రత

"సిమ్లా సంధి ఉపఖండంలో సుస్థిర శాంతికి దోహదకారి"

వార్సాలో శ్రీ స్వర్ణసింగ్ స్పష్టీకరణ

వార్సా, జులై 9—

ఇండో-పాకిస్తాన్ ఒప్పందంవల్ల ఉపఖండంలో సుస్థిర శాంతికి అవకాశాలు ఏర్పడినవని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడిక్కడ చెప్పారు.

పోలెండ్‌లో నాలుగోజాల పర్యటన ముగిసిన సందర్భంలో ఒక పత్రికాగోష్ఠిలో మాటాడుతూ ఆ ఒప్పందంలో ప్రధానాంశం సంపూర్ణ ధోరణులకు వ్యక్తిచెప్పి రెండు దేశాల మధ్య మంచి ఇరుగుపొరుగు సంబంధాలను నెలకొల్పుకొనడమని ఆయన వివరించారు.

రెండు దేశాల మధ్య సమస్యలను శాంతియుతంగా, ద్వైపాక్షికంగా పరిష్కరించుకొనాలని రెండు దేశాలు అంగీకరించినట్లు ఆయన చెప్పారు.

పాకిస్తాన్ భూభాగం మంచితన వేలను ఉపసంహరించుకొనడానికి ఇండియా అంగీకరించినదని చెబుతూ శ్రీ స్వర్ణసింగ్ ఇలా అన్నారు.

"మా ప్రధాని ప్రదర్శించినహుందాతనం ఇతర సమస్యలను పరిష్కరించుకొనడానికి మార్గాన్ని సుగమం చేయగలదని. రెండు దేశాలు తమ వనరులను తమ ప్రజల స్థితిగతులను మెరుగు పరుచడానికి వినియోగించగలవని ఆశిస్తున్నా"మని శ్రీ స్వర్ణసింగ్ ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

పొరుగు దేశాలతో ఇండియా సంబంధాలు

పొరుగు దేశాలతో ఇండియా సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, బర్మా, శ్రీలంక అధ్యక్షస్థానాలతో ఇండియాకు సన్నిహిత, మైత్రీ సంబంధాలు కలవని ఆయన చెప్పారు.

దురదృష్టవశాత్తు పెక్కు సందర్భాలలో ప్రైవేట్‌తో సత్సంబంధాలు లేవని, అదేకంతకూ మామూలు సంబంధాలు నెలకొల్పు కొనాలన్నది ఇండియా విధానమని ఆయన అన్నారు. ఇది సమ్మదిగా జరగవచ్చునని, ప్రస్తుతం వున్న పరిస్థితులలో రెండు పెద్ద ఇరుగుపొరుగు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచుకొనడం పరస్పరం అవగాహన ద్వారా మాత్రమే సాధ్యమని భారత విదేశాంగ మంత్రి చెప్పారు.

తన పోలెండ్ పర్యటనపట్ల తాను పూర్తిగా సంతృప్తి చెందానని, రెండు దేశాలమధ్య మైత్రి పరస్పర సహకారం మరింత పెంపొందినట్లు గట్టిగా విశ్వసిస్తున్నామని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

హరిజనులకు గృహ నిర్మాణం

(1 వ పేజీ తరువాయి)

భర్యలను ప్రభుత్వం తీసుకొనబోతున్నట్టు శ్రీ కృష్ణారావు వివరించారు.

సంక్షేమ నిధుల దుర్వినియోగం

అసెంబ్లీలో సభ్యుల విమర్శ

హరిజనులు, గిరిజనులు, తదితర వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ప్రభుత్వం కేటాయించే నిధులలో భారీ ఎత్తున దుర్వినియోగం జరుగుతున్నదని అందువల్ల ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అరించిన పరికాలను యివ్వడం లేదని వేడు అసెంబ్లీలో పలువురు సభ్యులు విమర్శించారు.

అంతకుముందు విద్యుద్ధక్తి మహిళా సంక్షేమశాఖ మంత్రిచే శ్రీమతి జయప్రద మహిళా సంక్షేమశాఖకు 50,04,400 రూపాలకు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు తమ శాఖకు 13 02,01,300 రూపాయలకు గ్రాంటు ఎదు అనుమతి పెట్టారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి హరిజన, గిరిజన సంక్షేమానికి అనేక కొన్ని రూపాయలు వెచ్చించినప్పటికి ఇంకా అస్పృశ్యత దురాచారమైనా తొలగలేదని, హరిజనుల జీవన పరిస్థితులు మెరుగుపడలేదని సభ్యులు అన్నారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. శ్రీకృష్ణ తర్కాన్ని పారంపిస్తూ అస్పృశ్యతా దురాచారం తొలగలేదని, గ్రామీణ ప్రాంతాలలో హరిజనులపై భూస్వాములు దౌర్జన్యం కొనసాగుతున్నదని అన్నారు.

ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లాలో హరిజనులపై కాల్పులు జరిగాయన్న వాటిపై విచారణ జరుపుతున్నట్టు పోలీసు సూపరింటెండెంట్ హరిజనుడు కావడంవల్ల ఆయనను అక్కడ నుంచి ప్రభుత్వం బదిలీ చేసిందని ఆయన ఆరోపించారు.

హరిజనులు, గిరిజనులకు విడ్డిన్నున్న ఇళ్ళ స్థలాలు యిచ్చుటంగా వున్నాయి. కొంతకాలం క్రితం తుపాను బాధితులకు కట్టించిన ఇళ్ళు కూలిపోయాయని, ఇటువంటి కూలిపోవడాలు జరగకుండా ఇళ్ళు నిర్మించాలని అన్నారు.

కులతత్వాలు, ద్వేషాలు పోతగాని సామాజికంగా మనం పురోభివృద్ధి సాధించలేమని, కులాంతర వివాహాలను తమిళనాడులో వలె ప్రోత్సహించాలని ఆయన సూచించారు. పారిశ్రామికీకరణ త్వరితంగా జరిగితేతప్ప అస్పృశ్యత దారిద్ర్యం, నిరుద్యోగం వంటి సమస్యలు, దురాచారాలు తొలగవని అన్నారు.

ఇండిపెండెంటు సభ్యులు శ్రీ ఎ. శ్రీనివాసులు రెడ్డి తమ ప్రసంగంలో నెల్లూరుజిల్లా వాకాడు విద్యాసంస్థల విద్యార్థులపై తీవ్రమైన ఆరోపణ చేస్తూ, ఈ ఆరోపణలపై విచారణ జరుపుతున్న కేంద్ర గూఢచారిశాఖకు అప్పగించాలని ఆయన కోరారు.

చిన్నచిన్న అధికారులు అంతపెద్ద వ్యవహారంపై విచారణ జరపలేరని ఆయన అన్నారు.

అక్కడ మానవహింగాలు, అవినీతి కార్యకలాపాలు, కిడ్నాపులు దుర్వినియోగం, విదేశాల నుంచి వచ్చే లక్షల రూపాయల విలువచేసే గోధుమలు, వాటాపోడి, దుర్వినియోగం అవుతున్నదని ఆయన ఆరోపించారు.

విచారణ జరిపి నివేదికను సంపాదించి ప్రభుత్వం కలెక్టరును అడేశించగా, కలెక్టరు సబ్ కలెక్టరును ఆదేశించారని, ఇంక ఆయన తహసీల్దారు, ఆయన గ్రామ కరణాన్ని ఆదేశిస్తారేమోనని, కరణం తలారిని పంపితే, తలారి అంతా సవ్యంగా వుందని నివేదిక పంపితే అది మనదాకా కలెక్టరు నివేదిక రూపంలో వస్తుందని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నారు.

అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో పెవిలియన్ నిర్మాణానికి ఆరు లక్షలు

హైదరాబాద్, జులై 10—న్యూఢిల్లీలో జరిగే మూడవ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనం రాష్ట్రం తరపున పెవిలియన్, మొదలైనవి నిర్మించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఆరు లక్షల రూపాయలు మంజూరుచేసింది. ఈ ప్రదర్శనలో దాదాపు అన్ని రాష్ట్రాలు పాల్గొంటున్నాయి.

పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతులు అభివృద్ధి గనులు, జియోలజీలకు చెందిన డైరెక్టరేట్లు ఈ ప్రదర్శనలో పాల్గొంటాయి. పెవిలియన్ నిర్మాణాన్ని రాష్ట్ర వాణిజ్య సంస్థ నిర్వహిస్తుంది. 60 దేశాలకుపైగా ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి.

పి హెచ్. డి. అవార్డు

వాల్తేరు, జులై 10— న్యూ క్లియర్ ఫిజిక్స్‌లో శ్రీ ఎం. శ్రీరామకృష్ణమూర్తి సమర్పించిన పరిశోధన వ్యాసాన్ని పరిశీలించినందున పి హెచ్. డి. అవార్డును ఇవ్వాలని ఆంధ్ర యూనివర్శిటీ నిర్ణయించింది.

సభాహక్కుల సంఘం ఏడవ నివేదిక

శాసనసభలో చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 10— సభాహక్కుల సంఘం ఏడవ నివేదికను సంఘం అధ్యక్షులు, డిప్యూటీ స్పీకరు శ్రీ జగన్నాథరావు అసెంబ్లీ పరిశీలించాలని ప్రతిపాదించినట్లుగా శాసనసభ తరఫున తొలిసారిగా సభ్యులు దానిపై చర్చ జరపడం, సవరణలు కూడా ప్రతిపాదించడం జరిగింది.

కాకినాడ మునిసిపల్ కమిషనర్ శ్రీ డి. శ్రీనివాసరావుపై వారు శాసనసభలో ప్రతిపాదించిన హక్కుల తీర్మానాన్ని హక్కుల సంఘం పరిశీలించి, కమిషనర్ సభాహక్కులను ఉల్లంఘించలేదని, అయిన బేషరతుగా క్షమాపణ చెప్పకోవడంవల్ల హక్కుల ఉల్లంఘన ప్రతిపాదనను విరమించాలని సభకు సిఫార్సు చేసింది.

ఆ అధికారి శాసనసభ్యుడైనా తన ఉత్తరాలను గౌరవించే సభా హక్కులను ఉల్లంఘించారని, అందువల్ల, ఈ విషయాన్ని మళ్ళీ హక్కుల కమిటీకి నివేదించాలని శ్రీ పి. వి. కె. రావు ప్రతిపాదించారు.

రాష్ట్రంలో అన్నిచోట్ల శాసనసభ్యులంటే ప్రభుత్వాధికారులకు గౌరవం లేకుండాపోతున్నదని, వారు సభాహక్కులను ఉల్లంఘించడం, హక్కుల అర్థానంవస్తే క్షమాపణ చెబుకోవడం సభ కమిటీముందట్టడం తొలినుంచి జరిగిపోతున్నదని, ఏదోవర్య తీసుకోకపోతే, వాటిలో మార్పు రాదని శ్రీ వి. రత్నసభాపతి అన్నారు.

ఈ విషయాలపై కాంగ్రెసు సభ్యులు శ్రీ ఎం, నారాయణరెడ్డి, శ్రీ పి. వి. కె. రావుల మధ్య కొంత వాగ్వివాదం జరిగింది.

తుదకు సవరణను శ్రీ నివ్వడి వివేదికను పరిశీలించాలన్న శ్రీ జగన్నాథరావు తీర్మానాన్ని సభ ఆమోదించింది.

మంత్రులకు స్పీకర్ శ్రీ రంగారెడ్డి హితవు

అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా వెలుపల విధాన ప్రకటనలు చేయరాదని

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 10—

విధాన ప్రకటనలుగాని, ముఖ్యమైన ప్రకటనలుగాని శాసన సభ సమావేశంలో వుండగా సభ వెలుపల చేయరాదని మంత్రులకు స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి నేడు సలహా ఇచ్చారు.

ముస్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ మానిక్‌రావు, ఇరిగేషన్‌మంత్రి శ్రీ పి. నరహరిరెడ్డి శాసనసభ సమావేశంలో వుండగా సభ వెలుపల చేసిన ప్రకటనంద్వారా సభా హక్కులను ఉల్లంఘించలేదని, విధాన ప్రకటనలుగాని, ముఖ్య ప్రకటనలుగాని వారు చేయలేదని స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి నేడు శాసనసభలో రూలింగ్ ఇచ్చారు.

విధాన ప్రకటనలుగాని, ముఖ్య ప్రకటనలుగాని ముందు శాసనసభలోనే జారీ చేయడం మర్యాద అని ఆయన వ్యవహరించారు.

"ఈ సంప్రదాయాన్ని కనక పాటిస్తున్నది కనుక శాసనసభ సమావేశాలలో వుండగా మంత్రులు కూడా ఈ సంప్రదాయాన్ని తు. చ. తప్పకుండా పాటించాలి" అని ఆయన అన్నారు.

ముదినిపల్ పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందని, ఉపాధ్యాయులను ఒక మునిసిపాలిటీనుంచి మరొక మునిసిపాలిటీకి బదిలీ చేస్తుందని విజయవాడలో శ్రీ మానిక్ రావు ప్రకటించారని, ఇది సభా హక్కుల ఉల్లంఘన క్రిందికి వస్తుందని జులై మూడవతేదీన శ్రీ వి. వి. కె. రావు ప్రభృతులు ఒక హక్కుల తీర్మానం తెచ్చారు.

ప్రభుత్వ అనుమతులో ఉచిత పేవరదు చేస్తే మంచిదని మంత్రి శ్రీ నరహరి రెడ్డి చెప్పినట్లు ఒక దినపత్రికలో ప్రచురితమైందని, ఇది కూడా సభాహక్కుల ఉల్లంఘన క్రిందికు వస్తుందని ఈ సభ్యులు తమ తీర్మానంలో పేర్కొన్నారు.

ముస్సిపల్ ఉపాధ్యాయుల బదిలీ విషయం ఇదివరకు ఒకసారి సభలో ప్రస్తావనకు వచ్చినప్పుడే ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, 1965 డిసెంబరులోనే జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులో ఇందుకు అధికారం పొందడం జరిగిందని, ఇందులో క్రొత్త ఎమీ లేదని, ఇందుకు అధికారం ఇప్పుడు పొందడం జరిగిందని మంత్రి శ్రీ మానిక్‌రావు చెప్పారు.

ఇది ముఖ్యమైన ప్రకటన గాని, విధాన ప్రకటనగాని కాదని తాము నిర్ణయించుకున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

మంత్రి శ్రీ నరహరి నివేదిక అసెంబ్లీ సమావేశంలో మాత్రమే చేశారు. అందువల్ల అది ముఖ్యప్రకటన కాదని స్పీకర్ నిర్ణయించారు.

గుంటూరులోని టెక్స్‌టైల్ టెక్నాలజీ కేంద్రం

వరంగల్‌కు మార్చే ప్రతిపాదన విరమించినట్టు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 10— గుంటూరులోని టెక్స్‌టైల్ టెక్నాలజీ కేంద్రాన్ని వరంగల్‌కు మార్చాలన్న ప్రతిపాదనను విరమించుకొన్నట్టు పారిశ్రామిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

లోగడ అక్కడ ప్రాక్టికల్ శిక్షణకు పౌకర్యాలు లేనందువల్ల ఆ సంస్థను అక్కడి నుంచి మరొక చోటికి మార్చాలని పలువురు సభ్యులు కోరినందువల్లనే వరంగల్‌కు మార్చాలని ప్రతిపాదించినట్టు మంత్రి తెలిపారు.

ఇప్పుడు మార్చరాదని శాసనసభ్యులు, ఇతరులు విజ్ఞప్తి చేసినందుకు దానిని విరమించినట్టు మంత్రి అన్నారు.

శ్రీయుతులు ఎ. శ్రీరాములు, ఎ. హనుమంతరావు ఎస్. వెంకటరత్నం, వి. వి. కె. రావు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ మంత్రి పై ప్రకటన చేశారు.

రాష్ట్రంలో చిల్లర నాణాల కొరత

ప్రభుత్వానికి ఫిర్యాదులు రాలేదని ఆర్థిక మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 10—రాష్ట్రంలో చిల్లర నాణాల కొరత వున్నట్టు ప్రభుత్వానికి ఫిర్యాదులేవీ రాలేదని, ఫిర్యాదులున్నప్పటికి కొరత లేకుండా చూడడానికి తగిన చర్యలు తీసుకోగలమని ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేడు అసెంబ్లీలో చెప్పారు.

రాష్ట్రంలో అనేక చోట్ల హోటళ్లలో, దుకాణాలలో చిల్లర లేదని బోర్డులు పెట్టారని, చిల్లర ఇవ్వవలసినప్పుడు ఇవ్వడం లేదని, అంతకుముందు ఒక పావధాన తీర్మానం ప్రతిపాదిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ ఫిర్యాదు చేశారు.

ప్రతిభ వుండికూడా స్వదేశంలో గుర్తింపు లేక భారతీయ శాస్త్రవేత్త అమెరికా పయనం

న్యూఢిల్లీ, జులై 9 — అధికారుల అధికార బలంవల్ల జరుగుతున్న దేశాన్ని వదలి వెళ్ళిన ఒక ప్రముఖ వైద్య శాస్త్రవేత్త కథ ఇది.

ఇక్కడ పవర్‌జింగ్ అనుమతిలో శిక్షణపొందిన క్రొత్త వైద్యశాస్త్రం (పెడియాట్రిక్ కార్డియాలజీ) అధినేతగా పనిచేసిన డాక్టర్ ఎస్. కె. పన్వార్ కడదిన వారం రాజీనామా చేశారు.

అమెరికాలోని ఒక యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం చేయడానికి ఆయన నేడు బయలుదేరారు. బయలుదేరే ముందు తానిలా విస్పష్టపరచెందిందీ ఆయన పరిచయరంగా చెప్పారు.

పెడియాట్రిక్ కార్డియాలజీలో అమెరికాలో డిగ్రీ తీసుకొన్న మొదటి భారతీయుడు డాక్టర్ పన్వార్.

వైద్య శాస్త్రంలో అత్యంత అధునాతనమైన శిక్షణలో ఇంతవరకు ఇండియా మొత్తంమీద పదిమందిమాత్రమే ప్రత్యేక ప్రావీణ్యత సంపాదించారు. అయితే వారిలో ముగ్గురో, నలుగురో ఇండియాలో పనిచేస్తున్నారు.

భారతీయ వైద్యశాస్త్రపరిశోధన "యంగ్ ఇంటెనిగేటర్ అవార్డు" ఈ సంవత్సరం నిడాక్టర్ పన్వార్‌కు లభించింది.

వైద్య పరిశోధనలో అత్యంత ఉత్కృష్టమైన పరిశోధనలు జరిపిన వ్యక్తికి లభించే అత్యున్నతమైన అవార్డు ఇది.

పవర్‌జింగ్ అనుమతిలో డాక్టర్ పన్వార్ కొనసాగించిన పరిశోధనలు వాటికి సంబంధించిన వ్యాసాలకు దేశంలోను, విదేశాలలో గల పైన్సు పత్రికలలో విశేషమైనప్రాధాన్యత, ప్రాచుర్యం లభించింది. ఆ వ్యాసాలపై అంతర్జాతీయ సమావేశాలలో చర్చలు జరిగాయి.

అమెరికాలోనైనా తానుపూర్తిగా నిర్ణయించుకొనలేదని, ఆ దేశంలో జీవించడం, అక్కడ పనిచేయడం వల్ల మోజువల్ల వెళ్ళడం లేదని ఆయన అన్నారు.

అమెరికాలో మంచి జీతం వచ్చే ఉద్యోగాన్ని వదలివేసి తాను పవర్‌జింగ్ అనుమతిలో ఉద్యోగానికి అంగీకరించినట్టు డాక్టర్ పన్వార్ తెలియజేశారు.

(ప్రయోగాలు చేయగలదన్న ఆశతోనే తానింతకాలం ఇండియాలో వుండగలిగినట్టు ఆయన ప్రకటించారు.

అడిగిన లేబొరేటరిని మరొక కథగానికి ఎలా ఇచ్చివేసింది చెప్పవలసిందని అడుగగా ఆయన ఇలా వివరించారు:

"ఈ దేశంలో మనిషిప్రాణానికి, కృషికి విలువలేదు. ఉన్నత పదవులలో వున్నవారితో మీకుగల సంబంధాలు, ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులను రోజుకు మీరెన్నిసార్లు సందర్శించింది, మరెంత మందిని ఎదురుచూస్తున్నారన్న దానికి విలువ వుంది."

కడపటి అయిదు సంవత్సరాలలో తన ఆశలన్నీ అడియాసలైనాయని ఆయన అన్నారు.

అమెరికా మంచి స్వదేశానికి తిరిగి రమ్మంటూనాడు అని ఆయన సంవత్సరాల క్రితం తనను ఎవరైనా సలహా అడిగి వుంటే "తప్పకుండా రండి" అని సలహా ఇచ్చేవాడినని. ఇప్పుడు అడిగితే వద్దని సలహాఇస్తానని డాక్టర్ పన్వార్ పేర్కొన్నారు.

"ఇంతకన్నా ఎవరేమి చేయగలరు? ఇంతకంటే ఎవరు మాత్రం ఏమి అంటారు?" అని ఆయన తన పరిశోధనలపై వ్యాఖ్యానించారు.

నిరాశవల్ల అనుమతిలో ఉద్యోగాన్ని నిరమించిన వారిలో తాను మొదటివాడను అని అన్నారు.

పరిణామ నర్సింగ్ కళాశాలలోనందు వల్ల ఒకరోగి మరణించడంతో ఆ రోగికి చికిత్స చేస్తున్న ప్రముఖ వైద్యుడు డాక్టర్ కె. ఆర్. జగదీష్ అనుమతి ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

డాక్టర్ జగదీష్ ప్రసిద్ధుడైన హృద్రోగ క్రొత్త చికిత్సా నిపుణుడు. ఈ వార్తలో ఆయన విశ్వాసాన్ని సందర్శించారు. ఆయన ఈ అనుమతిలో మొట్టమొదటిసారిగా గుండెను తెరచి చికిత్స చేశారు. ఆయన అసిస్టెంట్ చేసిన ముగ్గురు కలిసాగావున్నారని డాక్టర్ పన్వార్ తెలియజేశారు.

రకరకాల హృద్రోగాలకు తన పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న 14 మంది పిల్లల గతి ఎమిటోనని మాత్రమే విచారంకు వెడుతూవుంటే బాధ కల్గుతున్నదని డాక్టర్ పన్వార్ అన్నారు.

బోధనాభాష: ప్రభుత్వం వైఖరి

(1 వ పేజీ తరువాయి)

బట్టి కొన్ని నిర్ణీతమైన జూనియర్ కాలేజీలలో ఇంగ్లీషు బోధనా భాషగా సెక్షన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని మంత్రి స్పష్టం చేశారు.

శ్రీ డి. వెంకటేశం మాట్లాడుతూ. బోధనా భాష విషయంలో ప్రభుత్వం వారు విద్యార్థులకు చాలా పెద్ద అన్యాయం చేస్తున్నారని ఏర్పాటు చేశారు.

స్పీకర్: వాళ్ళ మాట ఏమోగాని, మీరు మాత్రం అన్యాయం చేస్తున్నారు, ప్రశ్నోత్తర సమయంలో పాలసీ విషయాలు తర్కిస్తూ.

శ్రీ ఎం. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు విద్యా మంత్రి సమాధానమిస్తూ, నల్లగొండ జిల్లాలో నిర్వాయిలో రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటి ఆధ్వర్యాన ఒక స్కూల్ నడుస్తున్నదని తెలిపారు.

అనంతపురం జిల్లా, హిందూపురం తాలూకాకు చెందిన కొడిగెనహళ్ళిలో, గుంటూరు జిల్లాలోని తాడికొండలో ఈ సంవత్సరం ఒక్కొక్కటి చొప్పున రెసిడెన్షియల్ స్కూల్స్‌ను స్థాపించడానికి ఈ సొసైటికి అనుమతించినట్టు కూడా ఆయన చెప్పారు.

పి. జి. కేంద్రాలుగా ఆరు కాలేజీల మార్పు

శ్రీ వి. శ్రీకృష్ణదేవిన ఒక ప్రశ్నకు విద్యా మంత్రి బదులు చెబుతూ ఈ సంవత్సరం పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలుగా రాష్ట్రంలోని ఆరు కాలేజీలను అప్‌గ్రేడ్ చేయడానికి సంకల్పించినట్టు తెలియజేశారు.

ఈ ఆరు కాలేజీలలో ఒకటి రాజమండ్రి ఇదివరకే అప్‌గ్రేడ్ అయింది, మిగిలిన అయిదు కాలేజీలు ఇవి కాకినాడ, కడప, కర్నూలు, విశాఖపట్నం, కరీంనగర్.

విజయవాడలో ఏ ఎస్. ఆర్. ఆర్., సి. వి. ఆర్. కాలేజీ పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌గా మార్చాలన్న విజ్ఞప్తి గురించి ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్‌తో సంప్రదింపులు జరపడం ద్వారా పరిశీలిస్తున్నట్టు విద్యా మంత్రి తెలియజేశారు.

ఫిరాయింపుకు విప్-కలెక్టర్‌ను, కలెక్టరును అడేశించలేదని, కలెక్టర్ స్వయంగా వివరణ జరిపి ప్రాథమిక నివేదిక పంపారని మంత్రి శ్రీ ఎం వి. కృష్ణారావు కోట్యం కల్పించుకొని చెప్పారు.

మంత్రి ప్రకటన పరికాదని కలెక్టర్‌గారు విప్-కలెక్టరును ఆదేశించారని. దాన్ని రుజువు చేయగలనని సవాలు చేస్తున్నానని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నారు.

విద్యా సంస్థలపై వచ్చిన ఆరోపణలను పి వి ఐ విచారణకు పంపితే, మేము వాటిని రుజువు చేయగలమని, రుజువు చేయకపోతే శాసన సభ్యత్వానికి రాజీనామా చేయగలనని ఆయన చెప్పారు.

రుజువైతే మంత్రి రాజీనామా ఇవ్వాలని కూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం తీవ్రంగానే విచారణ జరిపిస్తున్నదని, కలెక్టరు నివేదిక పంపారని, త్వరలోనే పారంపిక సంక్షేమ శాఖ డైరెక్టరు కూడా వెళ్ళి విచారణ జరపగలరని మంత్రి శ్రీ కృష్ణారావు చెప్పారు.

"వాస్తు ఒక కోటిరూపాయలు అన్నారు. పి. వి. ఐ కనిపించింది మేము రుజువు చేస్తాము 'అని శ్రీ శ్రీనివాసులు రెడ్డి అన్నారు.

"అక్కడి వ్యక్తి సామాన్యుడుకాడు. పెద్ద అధికారులను పంపి విచారణ జరిపించాలి' అని శ్రీ పి. శ్రీకృష్ణ కోరారు.

విచారణలో శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారి పక్షమా తీసుకొంటారా అని శ్రీ డి. వెంకటేశం (ఇండిపెండెంట్) అడిగారు.

నిష్పక్షపాతంగా విచారణ జరిపిస్తామని శ్రీ శ్రీనివాసులురెడ్డి సహకారం కూడా తీసుకుంటామని మంత్రి చెప్పారు.

హైదరాబాద్ నిజాం గృహాలలో 50 మంది వుండగా, వారిని సాలీనా 57 వేల రూపాయలు అద్దె చెల్లిస్తున్నారని, ఇదేదో గొప్పగా వున్నదని, దీన్ని మంత్రి స్వయంగా పరిశీలించాలని కూడా శ్రీ శ్రీనివాసులు రెడ్డి కోరారు.

నిజాయితీ వృత్తి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని శ్రీమతి కమలాదేవి (కాంగ్రెసు) శ్రీ పసంత నాగేశ్వరరావు (కాంగ్రెసు) ప్రభృతులు విజ్ఞప్తి చేశారు.

హరిజనులు, గిరిజనులకు ఇట్టు మిచ్చిన స్థలాలు పరవరా చేయాలని శ్రీమతి టి. కాంతాబాయి (కాంగ్రెసు) సూచించారు.

అన్ని పట్టణాలలోను ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు హాస్టల్స్ పెట్టాలని, ముఖ్యంగా గుంటూరులో ఒక హాస్టలును అత్యవసరంగా ప్రారంభించాలని శ్రీమతి విజయ రామానుజం (కాంగ్రెసు) విజ్ఞప్తిచేశారు.

హరిజనులు, వృత్తివనుల వారికి పని ముట్లు పరవరా చేసే నిమిత్తం ప్రభుత్వం కేటాయించిన నిధులలో ఒక్క పైసాకూడా వారికి అందలేదని శ్రీ ఎస్. వెంకటయ్య (కాంగ్రెసు) ఆరోపించారు.

శ్రీ గంటా సూర్యనారాయణ (కాంగ్రెసు) మాట్లాడుతూ, అస్పృశ్యత దురాచారం ఇంకా కొనసాగుతున్నదన్నారు.

ప్రయివేట్ హాస్టల్స్‌ను ప్రభుత్వమే స్వీకరించి నడపాలని. ఒక్కొక్క ఇంటి నిర్మాణంపై అర్థం లగించి అయితే ఇంకా యెక్కువమంది హరిజనులకు ఇళ్ళు నిర్మించి ఇచ్చి ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు.

శ్రీ ఎం. నారాయణదాస్ (కాంగ్రెసు) ప్రభృతులు కూడా చర్చలో పాల్గొన్నారు, చర్చ రేపు కొనసాగుతుంది.

'సమాజాభ్యుదయమే సాహిత్య లక్ష్యంగా వుండాలి'

'చైతన్యలహరి' ఉపన్యాసాలకు హైద్రాబాద్‌లో ఆర్థికమంత్రి శ్రీ భగవంతరావు ప్రారంభోత్సవం

"తిక్కన" మొదటి వ్యావహారికవాది అని శ్రీ దేవులపల్లి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 10—

సాహితీ రంగం ప్రజాశ్రేయస్సులను, సమాజ సౌష్ఠవాన్ని పెంపొందించే విధంగా దాని కార్యక్రమాలు వుండాలని, ఆ విధంగా కృషిచేసే సాహితీ సంస్థలను ప్రభుత్వం విస్మరించదని, అండదండలు వుంటాయని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు పేర్కొన్నారు.

గత సాయంత్రం ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రాంగణంలో జరిగిన 'చైతన్య లహరి' ఉపన్యాస కార్యక్రమాలను శ్రీ భగవంతరావు ప్రారంభించారు.

సభకు అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు. సాహిత్యం సమాజానికి ఒక లక్ష్యం చూపేదిగా వుండాలని శ్రీ భగవంతరావు అన్నారు.

సాహిత్యంలో అభిరుచి కలిగించేట్లు, కళాత్మకంగా "యువభారతి" కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అభినందిస్తూ, నిర్వహణలో ఆ కార్యకర్తలు చూపుతున్న శ్రమనిష్ఠను, బుద్ధిత్వాన్ని, ఎలాటి మంచి కార్యక్రమానైనా నిర్వహించగలిగిన దక్షతని గమనించగలిగినవని శ్రీ భగవంతరావు పేర్కొన్నారు.

యువభారతి సభ్యత్వం పొందడానికి వీలుగా ఏర్పరచిన "సాహితీ మిత్ర" పథకానికి, మాజీ మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు ప్రారంభోత్సవం చేశారు.

చైతన్యలహరి కార్యక్రమంలో మొదటిదైన "తిక్కన సోమయాజి" అన్న అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య దివాకర్ల వెంకటావధాని ప్రసంగించారు.

"మొదటి వ్యవహారిక భాషావాది"

సభకు అధ్యక్షత వహించిన శ్రీ రామానుజరావు ప్రసంగిస్తూ 'తిక్కన సోమయాజి' ఆంధ్రులకిమోదముకూర్చ(ప్రజాశ్రేయస్సును దృష్టిలో వుంచుకొని, జనుల నాల్కలపై వున్న పదజాలంతో భారతాన్ని పూర్తి చేసిన "మొదటి వ్యవహారిక భాషావాది" అన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

తిక్కన నెల్లూరు మండలంలో వున్నా, ఆయన పదజాలం వరంగలు, కరీంనగర్ ప్రాంతాల పదజాలం కూడా వుందని, అన్ని ప్రాంతాలకు చెందిన పదజాలం ఉపయోగించారని అన్నారు.

